క్లుప్తంగా

సకాలంలో రుణాలు చెల్లిస్తే రాయితీ



కళాజాతా నిర్వహిస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకునే రైతులు సకాలంలో చెల్లిస్తే రాయితీ లభిస్తుందని మంబోజిపల్లి డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ సౌభాగ్య అన్నారు. బుధవారం మండలంలోని కొంగోడ్ గ్రామంలో డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో రుణసదుపాయాలపై కళాజాతా నిర్వహించారు. బ్యాంకు ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణాలతో ఆర్థిక వృద్ధి సాధించడంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ సౌభాగ్య మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో కొంగోడు గ్రామంలో రైతులు, వ్యాపారులకు తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కృపాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ ఉదయ, సంఘం సీఈఓ సాయిరెడ్డి, సిబ్బంది, రైతులు, కళాకారులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఐసీడీఎస్ అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని మహిళా శక్తి కేంద్రం అధికారి సంతోషి అన్నారు. మండలంలోని జంగరాయి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్, చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, లైంగిక వేధింపులకు గురైతే హెల్ప్‌లైన్ సాయం పొందాలని వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీశైల, సర్పంచ్ బందెల జ్యోతి, ఉపాధ్యాయులు ప్రభాకర్, రమేష్, మాధవి, నర్సింలు పాల్గొన్నారు.

సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని ఏఎస్‌ఐ మిస్బావుద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని గౌతాపూర్ గ్రామంలో సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, రోడ్డు నిబంధనలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్‌కు స్పందించొద్దని, బ్యాంకు ఖాతా, ఓటీపీ వివరాలను చెప్పొద్దని అన్నారు. అపరిచిత వ్యక్తులు గ్రామంలో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని, వాహన చోదకులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న సూపర్‌వైజర్

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలోని నాలుగో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలు, తల్లుల హాజరు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతీ రోజు నాణ్యమైన భోజనం అందించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రాయిలాపూర్ సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మీ, ఆయా రజియా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థలాన్ని సర్వే చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

రేగోడ్(మెదక్): మండలంలోని రేగోడ్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గతంలో దాత కిషన్‌రావు ఇచ్చిన స్థలాన్ని సర్వే చేయాలని పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్‌రావు అధికారులను కోరారు. బుధవారం తహసీల్దార్, ఎంఆర్‌సీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు కుమ్మరి నారాయణ తుల్జారంగౌడ్, చక్రపాణి ఉన్నారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు

అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

అల్లాదుర్గం(మెదక్): కార్పొరేట్‌కు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం సర్కారు పాఠశాలలను అభివృద్ధి చేస్తోందని అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. 'మన ఊరు–మనబడి' పథకంలో భాగంగా మండలంలోని కాయిదంపల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారాయాయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తులసిరాం, టెలికాం అడ్వైజరీ కమిటీ జిల్లా సభ్యుడు కాశీనాథ్, ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ భేతయ్య, పీఆర్ డీఈఈ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు, అంజయ్య యాదవ్, శివరాం రాథోడ్, రంజీత్, మల్లేశం, హెచ్‌ఎంలు ధనుంజయ్య, రంజానాయక్ పాల్గొన్నారు.



అల్లాదుర్గం: కాయిదంపల్లి ప్రాథమిక పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

బ్యాంకు సేవలపై అవగాహన

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని డీసీసీబీ ఆధ్వర్యంలో అందిస్తున్న రుణాలపై బ్యాంకు మేనేజర్ ఎల్లయ్య బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అందిస్తున్న రుణాలపై కళాబృందం సభ్యులు పాటల రూపంలో వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధవి, ఎంపీటీసీ కుమార్‌గౌడ్, పాక్స్ శంకరంపేట్ చైర్మన్ ఆర్.అంజిరెడ్డి, మడూర్ చైర్మన్ కొంసాని శ్రీనివాస్ రెడ్డి, జంగరాయి చైర్మన్ సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చందంపేట చైర్మన్ చింతల సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కే.లక్ష్మారెడ్డి, ఏఎంసీమాజీ చైర్మన్ గంగ నరేందర్, డీసీసీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కొత్త సంగమేశ్వర్, క్యాషియర్ ఎండీ.ఇస్మాయిల్, పాక్స్ మడూర్ సీఈఓ బొమ్మరబోయిన కృష్ణ, జంగరాయి సీఈఓ వెన్నెల బాలకిష్టయ్య, చందంపేట సీఈఓ ఎండీ.పాషా, శంకరంపేట్ సీఈఓ శ్రీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ అధికారులు

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు భరోసా



చెక్కులను అందజేస్తున్న దేవేందర్ రెడ్డి

నిజాంపేట(మెదక్): సీఎంఆర్‌ఎఫ్‌తో పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కలుగుతుందని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని నిజాంపేట, నందిగామ, కల్వకుంట, బచ్చురాజ్‌పల్లి, నార్లాపూర్ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.6,29,500 విలువ గల చెక్కులను బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. అనంతరం మండలంలోని తిప్పన్నగుల్ల గ్రామంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ, సర్పంచులు గెరిగంటి అనూష్, అమరాసేనారెడ్డి, అనిల్, ఎంపీటీసీలు పప్పుల లహరి, బాల్‌రెడ్డి, లద్ద సురేష్, ఉప సర్పంచులు బాబు, శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బాపురెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాయకులు సంపత్, మావురం రాజు, నాగరాజు, లక్ష్మినర్సింలు, కిష్టారెడ్డి, అబ్దుల్, రవి, మహేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల్లో నిర్దేశించిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ నవీన్‌కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఉపాధి పనులు నిర్వహించాలని, కూలీల సంఖ్య పెంచి, గుర్తించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. హరితహారంలో భాగంగా నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపర చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీఓ

కుంట కట్ట కబ్జాపై ఫిర్యాదు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్న గ్రామంలోని దేవునికుంట కట్టను కొందరు కబ్జా చేశారని సర్పంచ్, కార్యదర్శికి బుధవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామసమీపంలో దేవుని చెరువు కట్టపై కొందరు డబ్బాలు ఏర్పాటు చేసుకుని దుకాణాలు పెట్టుకున్నారని, రెండు రోజులుగా మరికొందరు కట్టపై డబ్బాలు ఏర్పాటు చేసుకునేందుకు కట్టను తవ్వారని తెలిపారు. ఇష్టానుసారంగా కట్టను తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ కట్టను కబ్జా చేయొద్దని, గ్రామస్తుల సమక్షంలో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



దేవుని చెరువు కట్టపై తవ్విన దృశ్యం

సంక్షిప్త వార్తలు

◆ **సంతకాల సేకరణకు సహకరించాలి**

టేక్మాల్(మెదక్): బీసీ రిజర్వేషన్‌ను 50 శాతానికి పెంచాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 3న టేక్మాల్ మండల కేంద్రంలో చేపట్టనున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, జనాభా ప్రకారం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

◆ **కళాకారులకు సన్మానం**

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన కళాకారులను బుధవారం సన్మానించారు. ధర్మకర్త కిషన్‌రావు ఆధ్వర్యంలో కళాకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోపాల్, రాములు, మల్లేశం, ఎల్లం, భిక్షపతి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

◆ **ఘనంగా ఎల్లమ్మ బోనాలు**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని బూరుగడ్డలో మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం రేణుక ఎల్లమ్మదేవి కల్యాణం నిర్వహించారు. మహిళలు అమ్మవారి బోనాలతో ఊరేగింపు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ అంజమ్మ, ఉపసర్పంచ్ రేణుక, గొల్ల, కుర్మసంఘం సభ్యులు ఏర్పాట్లు చేశారు.

◆ **నివాళి**

పాపన్నపేట (మెదక్): మండలంలోని ఆరెపల్లిలో టీఎస్‌పీఎస్‌సీ సభ్యురాలు సుమిత్ర తల్లి విఠ్ఠోబాయి మృతిచెందగా, బుధవారం నిర్వహించిన అంత్యక్రియల్లో టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి పాల్గొని నివాళి అర్పించారు. ఆయనతో సభ్యులు సత్యనారాయణ, సర్పంచ్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

◆ **నేడు దనూరలో ఆలయ వార్షికోత్సవం**

టేక్మాల్(మెదక్): మండలంలోని దనూర కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరాలయ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి ఆంజనేయ స్వామి తెలిపారు. ఉత్సవంలో భాగంగా గోపూజ, రుద్రాభిషేకం, ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ ఉంటాయన్నారు. కార్యక్రమానికి తొగుట–రంగంపేట పీఠాధిపతి మాధవానందస్వామి హాజరవుతారని, భక్తులు పాల్గొనాలని కోరారు.

◆ **జాతీయ పోటీల్లో రాణించాలి**

నర్సాపూర్: ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే 44వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో రాణించాలని తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శోభన్‌బాబు ఆకాంక్షించారు. నర్సాపూర్‌లోని అల్లూరి సీతారామరాజు గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో సాఫ్ట్‌బాల్ శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నారాయణగుప్తా, ప్రిన్సిపాల్ భిక్షమయ్య, కోచ్ షాహనాజ్, పాల్గొన్నారు.

◆ **ముగిసిన నేత్ర శిబిరం**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని గౌతోజీగూడెంలో రెండు రోజులు కొనసాగిన కంటి వెలుగు శిబిరం బుధవారం ముగిసింది. శిబిరంలో 274 మందికి పరీక్షలు నిర్వహించి, 32 మందికి రీడింగ్ అద్దాలు అందించినట్లు తెలిపారు. 25 మందికి దూరపు అద్దాలకు ఆర్డర్ చేశామని, 21 మందికి ఆపరేషన్‌కు రెఫర్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య బృందం, పీహెచ్‌సీ వైద్యులు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, కార్యదర్శి నందిని పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్ అడ్మిషన్లపై ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మోడల్‌స్కూల్‌లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభించామని, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, మెరిట్ ఆధారంగా అడ్మిషన్లు లభిస్తాయని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విఠల్‌నాయక్, ఉపాధ్యాయులు సుయోధన్‌రావు, రాఘవేందర్ తదితరులున్నారు.

మధ్యాహ్న భోజనం పునరుద్ధరణ



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఇనగండ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో కొద్ది రోజుల క్రితం నిలిచిపోయిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని బుధవారం తిరిగి పునరుద్ధరించారు. రెండు నెలల క్రితం మధ్యాహ్న భోజన నిర్వాహకులు నాసిరకమైన కూరగాయలతో విద్యార్థులకు భోజనం పెట్టడంతో తల్లిదండ్రులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. కాగా అప్పటి నుంచి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పూర్తిగా నిలిచిపోయింది. దీనిపై పాఠశాల విద్యా కమిటీ, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీపీ మంజుల తదితరులు ఎమ్మెల్యే మదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే కలెక్టర్‌కు సమస్యను వివరించడంతో తిరిగి మధ్యాహ్న భోజనం ప్రారంభమైంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.


విద్యార్థులు పాఠశాలకు విధిగా హాజరు కావాలి



విద్యార్థులతో ఉపాధ్యాయులు

టేక్మాల్(మెదక్): ప్రతీ విద్యార్థి ప్రతీ రోజు పాఠశాలకు విధిగా హాజరు కావాలని టేక్మాల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం వసంత అన్నారు. గత నెలలో వంద శాతం హాజరు నమోదు చేసిన విద్యార్థులను బుధవారం అభినందించి, పెన్నులను బహూకరించారు. క్రమశిక్షణతో చదువుకోవాలని, కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజీజ్, అజ్గర్, వెంకటరమణ, చాంద్‌పాషా, రజిత, స్వప్న, సమత, దుర్గాప్రసాద్, హైమద్ అలీ ఉన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న సీఐ జార్జ్

పెద్దశంకరంపేట(మెదక్): కుల వివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) నూతన డైరీని అల్లాదుర్గం సీఐ జార్జ్ బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఆవిష్కరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని, గిరిజన చట్టాలు, పౌరహక్కులను గౌరవించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ బాలరాజు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, నాయకులు అరుణ్‌కుమార్, సాయిలు, శ్రీశైలం, బాలకృష్ణ, ప్రవీణ్ తదితరులున్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

నర్సాపూర్: నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మూడో వార్డులో డంగోరియా ఆస్పత్రి ఎదుట సీసీ రోడ్లు, మురికి కాలువ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని, అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమొద్దీన్, కౌన్సిలర్లు ఇష్రత్ సిద్దిఖా, అశోక్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు హబీబ్‌ఖాన్, దావుద్, సాగర్, నగేష్, ఆంజనేయులుగౌడ్, చంద్రాగౌడ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కౌన్సిలర్ ఇష్రత్‌సిద్దిఖా శాలువాలతో ఘనంగా సన్మానించారు.



ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

'కత్తెర పురుగు'ను సకాలంలో గుర్తించాలి

ఏఓ స్వప్న

కౌడిపల్లి(నర్సాపూర్): మొక్కజొన్న పంటను నష్టపరిచే కత్తెర పురుగును సకాలంలో గుర్తించి నివారించాలని ఏఓ స్వప్న రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని తునికిలో మొక్కజొన్న, జొన్న, వరి పంటలను పరిశీలించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతి అధికంగా ఉందని, దీని నివారణకు లీటరు వేపనూనె 200 లీటర్ల నీటిలో కలిపి మొక్కజొన్న కాండం మొదట చల్లుకోవాలన్నారు. మొక్క ఎక్కువగా పెరిగితే ఎకరాకు ఇమామెక్టిన్ బెంజోయెట్ 100 గ్రాముల రసాయనాన్ని 200లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. జొన్నలో మొవ్వు ఈగ నివారణకు ఎకరాకు మోనోక్రోటోపాస్ 400 మిల్లీలీటర్లు 200 లీటర్ల నీటిని కలిపి పిచికారీ చేయాలని వివరించారు. ప్రతీ రోజు పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మోతాదును మించి ఎరువులు, రసాయన మందులు వాడొద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్‌గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తునికిలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏఓ, ఏఈఓ

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ జిల్లా కేంద్రంలో శ్రీమాతా బోరంచమ్మ సరస్వతీ ఆలయ సముదాయంలో శివ, పంచాయతన, స్వర్ణాకర్ష, భైరవ స్థిర ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రశనం, రక్షబంధనం, దీక్షాదారుణ, ఆలయ ప్రవేశాలు నిర్వహించారు. గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జంగిటి పరమేశ్వర్, ఈరంటి సత్యనారాయణ, కోశాధికారి మెంగని నారాయణ, అశోక్ రెడ్డి, యాచం బాలరాజ్ తెలిపారు.



విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం



నర్సాపూర్: నగర శివారు కొంపల్లిలో జరిగిన సీఎం రాజకీయ కార్యదర్శి, మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కూతురు వివాహ వేడుక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మీయంగా పలకరించుకుంటున్న సీఎం కేసీఆర్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి.

సస్యరక్షణతో వరిలో తెగుళ్ల నివారణ

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతులు వరి సాగులో సస్యరక్షణ చర్యలు పాటిస్తే తెగుళ్లను నివారించవచ్చని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బండపోతుగల్, ఫైజాబాద్, చండూర్ గ్రామాల్లో పర్యటించి, వరి పంటలను పరిశీలించారు. వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించామని, దీని నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పిలక దశలో ఉన్న వరి పైరులో ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 10 కిలోలు, లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు 8 కిలోలు, లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.4జీ నాలుగు కిలోలు వేయాలన్నారు. లార్వా దశలో వరిని నష్టపరిస్తే నివారణకు క్వినాల్‌ఫాస్ 2 ఎంఎల్, ప్రొఫెనోఫాస్ 2 ఎంఎల్, లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పీ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వరిలో జింక్ పోషక లోపం ఉందని, దాని నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి చల్లుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ భూపాల్, రైతులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



బండపోతుగల్‌లో వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ బాల్‌రెడ్డి

'కంటి వెలుగు' శిబిరాలు ప్రారంభం

రామాయంపేట(మెదక్): రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ పుట్టి విజయలక్ష్మి ప్రారంభించారు. వార్డు ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుట్టి యాదగిరి, చంద్రపు కొండల్‌రెడ్డి, మల్యాల కిషన్, దేవుని రాజు, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చింతల యాదగిరి, డాక్టర్ హరిప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ మంచాల లక్ష్మణ్ బుధవారం ప్రారంభించారు. గ్రామంలో ప్రజలు శిబిరంలో నేత్ర పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఉపసర్పంచ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



రామాయంపేట: శిబిరాన్ని ప్రారంభిస్తున్న జితేందర్‌గౌడ్, విజయలక్ష్మి

యువతి వివాహానికి ఆర్థిక సాయం

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల తండాకు చెందిన రాములు నాయక్ కూతురు వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు, హైకోర్టు న్యాయవాది తాళ్లపల్లి రాజశేఖర్ రూ.పదివేల ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం పార్టీ కార్యకర్తలు పెళ్లికూతురు తండ్రికి నగదును అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా మండల శాఖ అధ్యక్షుడు శివ్లానాయక్, పట్టణ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, దేవీసింగ్, బిల్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట్(మెదక్): మండలంలోని చందంపేట్ గ్రామంలో ఇటీవల మరణించిన వడియారం ఎల్లమ్మ కుటుంబానికి గ్రామ గంగపుత్ర సంఘం సభ్యులు ఆర్థిక సాయం అందించారు. బుధవారం మృతురాలి కుటుంబానికి రూ.5,750 నగదు అందజేశారు.



సాయం అందిస్తున్న దృశ్యం